ప్రజాశక్తి
శనివారం 4 మే 2024 8 పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

జగన్ భూ దోపిడీని సాగనివ్వను

- జగన్ భూ దోపిడీని సాగనివ్వను
- రెండో సంతకం భూ చట్టంపై పెడతాను:చంద్రబాబు
- పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శం: పవన్‌కళ్యాణ్
- నగరంలో భారీ రోడ్ షో



ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి–నెల్లూరు ప్రతినిధి

పేద, మధ్య తరగతి భూములు దోపిడీ చేయడానికి జగన్ తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేస్తూ తాను రెండో సంతకం పెడతానని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తెలిపారు. శుక్రవారం నెల్లూరు నగరంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. స్థానిక కెవిఆర్ పెట్రోల్ బంకు నుంచి నర్తకి సెంటర్ వరకు రోడ్‌షో సాగింది. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో చంద్ర బాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికలు తెలుగు జాతికి,అవినీతి పరుడుకి జరిగే ఎన్నికలన్నారు. ఇటీవల జగన్ తీసుకొచ్చిన భూ చట్టం ప్రజల ఆగ్రహానికి గురవుతుందన్నారు. తాతలు, ముత్తాలు భూములిస్తే అ రికార్డులు జగన్‌వద్ద పెట్టుకొని ఆక్రమణ చేయడానికి సిద్ధమయ్యారన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం డిఎస్‌సి పై పెడితే, రెండో సంతకం జగన్ తీసుకొచ్చిన భూచట్టాన్నిరద్దు చేయడానికే నన్నారు. ప్రజలకు పది రూపాయాలిచ్చి, వంద రూపాయలు దోచుకుంటున్నా రన్నారు. జగన్ శవరాజకీయాలు చేస్తున్నా రన్నారు. ఎన్నికల సంఘం వలంటీర్లు నుంచి పింఛన్ ఇవ్వదని చెబితే సచివాలయానికి పంపి 33 మంది చనిపోడానికి కారణ మయ్యార న్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ రూ.4 వేలు అందిస్తామన్నారు. చంద్రన్న బీమాను తాము ప్రవేశపెడతామని తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. తాము 140 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. జూన్ 4 తరువాత జగన్ ఇంటికి పోడానికి సిద్ధమయ్యారన్నారు. ధర్మానికి, అధర్మానికి జరిగే యుద్ధంలో అందరూ కలిసి పనిచేయాలన్నారు. నెల్లూరులో మాజీ మంత్రి పి.నారాయణ పోటీ చేస్తున్నారని, ట్యూషన్ చెప్పుకునే స్థాయి నుంచి దేశవ్యాపితంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేశారన్నారు. పవన్‌కళ్యాణ్ నెల్లూరులో చదువుకొని పెరిగారని, సినీహీరో కావడానికి ట్రైనింగ్ ఇచ్చినందున పవన్ స్టార్‌గా ఎదిగారన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సంపాదించుకొని సామాజిక సేవలకు ఖర్చుచేస్తున్నారని, కోట్లు సంపాదించి విజయసాయిరెడ్డి ఇక్కడ పోటీ చేస్తున్నారన్నారు. ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జగన్ అరాచకాలు చూసి తట్టుకోలేక టిడిపిలో చేరారన్నారు. ప్రజలు మంచి వ్యక్తులను గెలిపించి పార్లమెంట్, అసెంబ్లీకి పంపాలని పిలుపునిచ్చారు.

నగరంలో బారీ రోడ్ షో

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత వపన్ కళ్యాణ్‌లు శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు కెవిఆర్ పెట్రోల్ బంకు నుంచి ప్రారంభించాల్సిన రోడ్‌షో 7.30 గంటల తరువాత ప్రారంబించారు. సుమారు రెండు గంటల పాటు ఆలస్యమైంది. కెవిఆర్ పెట్రోల్ బంకు, ఆర్‌టిసి, మద్రాసు బస్టాండ్, విఆర్‌సి వరకు అక్కడ నుంచి ట్రంకురోడ్డు , గాంధీబొమ్మ మీదుగా నర్తకి సెంటర్ వరకు సాగింది.

2లో

పేదల గుండెల్లో మా 'రాజు'..!

నిజాయతీ పరుడుకు ఓటెయ్యండి- మాజీ కలెక్టర్ సుజాతరావు



మాట్లాడుతున్న రిటైర్డ్ కలెక్టర్ సుజాతరావు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు కలెక్టర్‌గా పనిచేసి, పేద ప్రజల గుండెల్లో మారాజులా నిలిచిపోయారని, అలాంటి నిజాయతీపరుడైన కొప్పోల రాజును ఎంపిగా గెలిపించుకోవాలని నెల్లూరు పూర్వపు కలెక్టర్ సుజాతారావు అన్నారు. శుక్రవారం ఆమె నగరంలో మీడియాతో మాట్లాడారు. నెల్లూరు కలెక్టర్‌గా నలబై సంవత్సరాల క్రితం ఇక్కడ పనిచేశానని, విజయవాడ సొంత ఊరైనా నెల్లూరురంటే తనకు అపారమైన ప్రేమన్నారు. కొప్పోలు రాజు తన తరువాత నెల్లూరుకలెక్టర్‌గా పనిచేసి పేద ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. కలెక్టర్ ఎస్ఆర్ శంకరన్‌ను ఆదర్శంగా తీసుకొని పనిచేశామని, పేదలకు

2లో

హోం ఓటింగ్ ప్రారంభం



ఓటు వేయిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి నెల్లూరు

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 85 ఏళ్ల పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించే ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం జిల్లా పరిధిలోని కావలి, కందుకూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, ఉదయగిరి, నగరం, రూరల్ నియోజక వర్గాల్లో హోం ఓటింగ్ ప్రక్రియ జిల్లా అధికారులు ప్రారంభించారు. కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం, గ్రామంలో అనారోగ్యంతో మంచంపై ఉన్న ఓ వృద్ధుడి ఇంటి వద్దకు వెళ్లి ఓటు సేకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఓటు సేకరించారు. కావలిలో ఆర్‌డిఒ శీనా నాయక్, కందుకూరులో సబ్ కలెక్టర్ విద్యాధరి సమక్షంలో ఓటు హక్కు సేకరించారు. జిల్లాలో ఇంటి వద్దనే ఓటు వేసేందుకు అంగీకరించిన మొత్తం 1712 మంది వికలాంగులు, వయోవృద్ధుల నుంచి ఈ ఓట్లు సేకరించనున్నారు. ఈనెల 5వ తేదీ వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.

వైసిపిలోకి వలసలు



కండువాలు వేస్తున్న బుర్రా మదుసూధన్‌యాదవ్

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో తెలుగుదేశం పార్టీ నుంచి ఆ పార్టీ ముఖ్య నాయకులు తెలుగుదేశం ఎడి వైసీపీ లోకి భారీ సంఖ్యలో చేరారు. జగన్మోహన్ రెడ్డి సామాజిక దక్పథం తోటి బడుగు బలహీన వర్గాలకు జనరల్ సీట్లో అభ్యర్థిగా ప్రకటించి బీసీల పక్షపాతయ్యాడు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్న దానిపట్ల ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల పట్ల బాధ్యతాయుతంగా ఉన్న బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు అభ్యర్థి కావడం కూడా సంతోషించతగ్గ విషయం అందుకని బీసీల పట్ల చిన్నచూపు ప్రదర్శిస్తున్న తెలుగుదేశాన్ని వీడి వైసీపీ పార్టీలో చేరుతున్నామని ఈ సందర్భంగా

2లో

వైసిపి, టిడిపిలకు క్రాస్ ఓటింగ్ గుబులు

సిఎస్‌లో

శ్మశాన వాటికలు కట్టించలేరా..

8లో

రూ.4.79 లక్షల నగదు స్వాధీనం

2లో

సమస్యల పరిష్కారమే సిపిఎం ధ్యేయం

-సిపిఎం ఎంఎల్‌ఏ అభ్యర్థి మూలం రమేష్



ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కరించేందుకు నిరంతర పోరాటం చేసేది సిపిఎం అని ఇండియా బ్లాక్ బలపరిచిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్ అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరం లోని 47వ డివిజన్ పరిధిలోని కుక్కలగుంట, కామాటి వీధి, రాజేంద్రనగర్, మసీద్ సెంటర్ ,కోటమిట్ట సెంటర్, గరిస వీధి సెంటర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సిపిఎం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి పరిష్కారం, విజయమహాల్ రైల్వే గేటు ప్రాంతంలో బాక్స్ టైపు బ్రిడ్జి, డంపింగ్

2లో

టిడిపిలో పలువురు చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇంటూరి, వేమిరెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు

ఎన్నికలు దగ్గరకు వచ్చేకొద్ది, కందుకూరులో వైసీపీకి షాక్ లు మీద షాక్ లు తగులుతున్నాయి. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ వైఖరి నచ్చక, వైసిపి అధికార పార్టీ కీలక నేతలు తెలుగుదేశం గూటికి చేరుతున్నారు. తాజాగా కందుకూరు పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర నాయకులు కొల్లూరి కొండయ్య (గ్యాస్ కొండయ్య), పట్టణ యూత్ అధ్యక్షుడు వాకా రాజారెడ్డి, మాజీ కౌన్సిలర్ పొడపాటి నాగేశ్వరరావు, వలేటివారిపాలెం మండల మాజీ అధ్యక్షులు దామా ప్రవీణ్, మహిళానేత గుండ్లపాలెం

2లో

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పజాశక్తి-నెల్లూరు

జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకి పెరుగుతున్న దష్ట్యా కార్మికులు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివిధ దుకాణాల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు ఎండ తీవ్రతను బట్టి పనివేళలు నిర్ణయించాలని దుకాణాల నిర్వహకులకు

2ల

మొదటిపేజీ తరువాయి

జగన్ భూ దోపిడీని సాగనివ్వను

దారిపొడువునా జనం స్వాగతం పలికారు. రోడ్లు కిక్కిరిసాయి. సుమారు నాలుగు గంటలపాటు ట్రాఫిక్ జామ్ అయింది. నగర ప్రజల తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మొదటిపేజీ తరువాయి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సూచించారు. రాష్ట్ర ప్రకతి విపత్తుల నిర్వహణ సంస్థ సూచించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. హెల్త్ చెకప్‌లు చేయిస్తూ కార్మికుల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు. అత్యవసర ఐస్ ఫ్యాక్‌లు, ఓఆర్ఎస్, ఐవి ఫ్లూయిడ్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్లు పని ప్రదేశాల్లో సిద్ధంగా ఉంచుకోవాల న్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 12 నుంచి నాలుగు గంటల వరకు బయటకు రాకుండా ఉండాలన్నారు. ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు ఎండ తీవ్రతలో పనిచేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా సౌకర్యం కల్పించాలన్నారు. ఎప్పుడూ తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్లినప్పుడు తల తిరుగుట, వాంతులు, అనారోగ్య సమస్యలు ఏర్పడితే వడదెబ్బగా గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు కానీ, నిమ్మరసం గాని, కొబ్బరి నీరు కానీ తాగాలన్నారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రాకపోతే శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓ ఆర్ ఎస్ కలిపిన నీటిని తరచూ తీసుకోవాలన్నారు. బాలింతలు, చిన్నపిల్లలు, వయో వృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదన్నారు. కార్మికుల ందరూ ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని పనులు చేసుకోవాలని, ప్రజలందరూ కూడా అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

మొదటిపేజీ తరువాయి

వైసిపిలోకి వలసలు

పార్టీలో చేరిన వారు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి కందుకూరు నియోజకవర్గం అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లా డుతూ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి బడుగుల పట్ల బలహీన వర్గాల పట్ల ఎంతో సామాజిక దక్పథంతో వాళ్ళని రాజ్యాధికారంలో భాగం చేయాలని దఢ సంకల్పంతో బీసీలకు జనాభా ప్రాతిపదికన గెలిచే టిక్కెట్లు కేటాయించి వారిని శాసనసభకు పార్లమెంటుకు శాసన మండలి కి రాజ్యసభకు ప్రాతినిధ్యం కల్పించి ప్రోత్సహిస్తున్నారు. కందుకూరు నియోజకవర్గం లో తెలుగు దేశాన్ని నాపై నమ్మకంతో వైసీపీలో చేరుతున్న మీకందరికీ తగిన ప్రాధాన్యత ప్రాముఖ్యత కల్పిస్తానని తెలియజేశారు. ప్రముఖ తెలుగుదేశం మహిళా నాయకురాలు కొత్తగొర్ల వసంత ఆ పార్టీకి రాజీనామా చేసి తన అనునాయులతో వైసీపీలో బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో చేరారు. తెలుగుదేశం వీడి వైసీపీలో చేరిన వారిలో బక్కమంతుల రమేష్, కృష్ణ, తిరుపాలు, అంకయ్య, వెంకట్రావు, మనోజు, హరీష్, గౌరీ శంకర్ తదితరులు పార్టీలో చేరారు. వారందరికీ బుర్ర మధుసూదన్ యాదవ్ వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ జిల్లా నాయకులు వంటేరు గంగరాజు, వంటేరు మల్లికార్జున, దేవరాల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో 70కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-మనుబోలు:వైసిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు చూసే తాము వైసీపీలో చేరుతున్నామని కుడితిపల్లి కొండూరు సత్రం గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఉపసర్పంచ్ ఆవుల తులసీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి కాకాని నివాసంలో దాసరి వెంకటసుబ్బయ్య గౌడ్ దాసరి శ్రీనివాసులు గౌడ్ పసుపులేటి నాగేంద్ర బుంగ నరసింహ బుంగ మహేశ్వరయ్య లతో పలువురు చేరారు.

ప్రజల గుండెల్లో మా‘ రాజు’..!

మొదటిపేజీ తరువాయి

భూములు, ఇళ్లు, ఇంటి స్థలాలు పంపిణీ చేశామన్నారు. కె. రాజు అక్ష్యరాస్యతా ఉద్యమం నిర్వహించి దేశంలోనే మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. సారా వ్యతిరేక ఉద్యమం, అటు తరువాత పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలోని పది కోట్ల మంది మహిళలతో పొదుపు గ్రూపు సంఘాలు నిర్వహించిన గొప్ప వ్యకిగా ఆయనను గౌరవిస్తామన్నారు. నెల్లూరులో ప్రతి గ్రామంలో ఆయన ప్రజలను కలిశారన్నారు. ఐఎఎస్ అధికారిగా అనేక ప్రాంతాల్లో పనిచేసినా నెల్లూరులో పనిచేసిన సమయంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఢిల్లీకి వెళ్లిన తరువాత ఆయన అనేక చట్టాల రూపకల్పనలో కృషిచేశారన్నారు. ఉపాధి హామీ పథకం తీసుకొచ్చారని, ఇప్పటికీ దేశ వ్యాపితంగా ఇది పేదలకు అన్నంపెడుతుందన్నారు. ఉద్యోగ హక్కు, పేదలకు విద్య హక్కు, రేషన్ షాపుల్లో ఐదు కేజీల బియ్యం పంపిణీ అనేక చట్టాలు తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. కలెక్టర్లు సహాయం డబ్బున్న వాళ్లకు అవసరం లేదని, నిరుపేదలకు సహాయం అందించడానికేనని గుర్తించి తాము పనిచేశామని పేర్కొన్నారు. సమాజం మార్పు కోసం కలెక్టర్లు పనిచేశారన్నారు. ఐఎఎస్ అంటే ఉద్యమం కాదని, ఏ అసరా లేని వారికి సాయం చేయడమేనన్నారు. దేశంలో సంపద అంతా పది మంది చేతుల్లో ఉందని, 45 శాతం ఆస్తులు వారి చేతుల్లోనే ఉందని, సమాజం నడవాలంటే సమాన హక్కులుండాలన్నారు. రాజు తనకంటే జూనియర్ అయినప్పటికీ చిత్తశుద్ధితో పనిచేశారని తెలిపారు. ధైర్యంగా నెల్లూరు జనరల్ సీటుల్లో నిలబడ్డారన్నారు. తానకు రాజకీయాలతో సంబంధాలు లేవని, రాజు కోసమే వచ్చానని చెప్పారు. యువతకు ఉద్యోగం, ఉపాధి కనిపించడం లేదని, మంచి విద్య లేదన్నారు. నెల్లూరు ప్రజలతో ఉండి పనిచేస్తారని అలాంటి వ్యకిని నెల్లూరు ప్రజలు ఎన్నుకోలని కోరారు. ఓటు సమాజాన్ని మార్చుడానికి ఉన్న ఆయుదమని దీనిన ఓటర్లు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. నెల్లూరు రాజకీయాల్లో కోటేశ్వర్లు వచ్చారని, అతి సాధారణ వ్యక్తి, ప్రజల కోసం పనిచేసే వ్యక్తి కె. రాజు అన్నారు. మంచి చోటివ్వండి, ఓట్వేయండని కోరారు. సీనియర్ ఐఎఎస్ అధికారి పివి రమేష్ మాట్లాడుతూ రాజకీయాల్లోకి రావాలంటే డబ్బు, కోటేశ్వర్లు ఉండాలని, అలాంటి సమయంలో రాజు 40 సంవత్సరాల అధికారిగా ప్రజల కోసం నెల్లూరు ,దేశ వ్యాపితంగా సేవ చేశారన్నారు. డబ్బున్న వ్యక్తులు కోట్లుతో ఓట్లు కొనుగోలు చేస్తున్నారన్నారు. నెల్లూరుపై ఉన్న ప్రేమతోనే ఇక్కడ నుండి పోటీచేస్తు న్నారని ప్రజల గుర్తించి, మంచి వ్యక్తిని పార్లమెంట్‌కు పంపాలని కోరారు.

సమస్యల పరిష్కారమే సిపిఎం ధ్యేయం

మొదటిపేజీ తరువాయి

యార్డును దొంతాలి ప్రాంతం వద్దకు తరలించి ఆ ప్రాంతంలో చిల్డ్రన్స్ పార్కు, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవాలని కొందరు వ్యక్తులు చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకున్నామన్నారు. ఆ ప్రాంతంలో ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం పేరుతో పార్కు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు సిపిఎం చేసిన పోరాట ఫలితమే అన్నారు. కార్మిక వర్గానికి అన్ని సమయాల్లో వెన్నంటి తోడూ, నీడగా ఉంటూ, వారు చేస్తున్న పోరాటాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొని మద్దతు ఇస్తున్న వామపక్ష పార్టీలను ఆదరించాలని, రానున్న ఎన్నికల్లో ఇండియా బ్లాక్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించుకోవాలని పేర్కొన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై తనను, హస్తం గుర్తుపై కొప్పోలు రాజుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు.

గత 10 ఏళ్ల కేంద్రంలో అధికారంలోని మోడీ ప్ర భుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అమలు చేసిందన్నారు. మూడు రైతు నల్ల చట్టాలను అమలు చేసే ప్రయత్నం చేసిందన్నారు. నాలుగు లేబర్ కోడ్ల పేరుతో కార్మికుల హక్కులన్నింటినీ పిండేసి కార్మికులను బానిసల్లాగా పనిచేయించాలని ప్రయత్నంచేసిందన్నారు. కేంద్రం అవలంభించిన విధానాల నీ కార్మికులకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్షంలో ఉన్నటిడిపి, జనసేన పార్టీలు నూటికి నూరు శాతం బిజెపి విధానాలను అమలు చేస్తూ తమ అజెండా అంతా ఒకటే అని ప్రకటించా రన్నారు. పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బిల్లుకు అనుకూలంగా రాష్ట్రానికి చెందిన 25 మంది పార్లమెంట్ సభ్యులు ఓట్లు వేశారన్నారు. అందువల్ల బిజెపిని ఓడించాలని, ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న పార్టీలను, తొత్తులుగా వ్యవహరిస్తున్న వారిని ఓడించాలని కార్మిక వర్గం తరపున తాము పిలుపు నిస్తున్నా మన్నారు. జిల్లాలోని నగర నియోజకవర్గం నుంచి వామపక్షపార్టీలకు చెందిన అభ్యర్థి గెలుపునకు కార్మిక, కర్షక వర్గాలు పనిచేయాలన్నారు. వామపక్ష పార్టీల అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే కార్మిక గళాన్ని ప్ర భుత్వానికి వినిపించడం సాధ్యమవు తుందన్నారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కత్తిశ్రీనివాసులు, అల్లాడిగోపాల్, ఆలూరు తిరుపాలు, గండవరపు శేషయ్య, సిపిఎం నగర కమిటీ నాయకులు పి చంద్రా రెడ్డి, ఎ.శ్రీనివాసులు, తమిళనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ కుమార్ , స్థానిక సిపిఎం శాఖ సభ్యులు, మహిళా నాయకులు, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

48 డివిజన్లో విష్ణుశ్వరపురం, మెక్లియన్స్ రోడ్డు, విరాట్ నగర్, సుందరయ్యనగరం, కపాడిపాళెం, రైల్వే ఫీడర్స్ రోడ్డు, రంగనాయకులపేటలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య, ఎం.పుల్లయ్య, పి.పెంచలయ్య, వెంకటేశ్వర్లు, తాళ్లూరు మాల్యాద్రి, రషీద్, అమానుల్లా, 39,40 వ డివిజన్ పరిధిలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య.కొండ ప్రసాద్, మాల కొండయ్య. ఎస్కె ఖలీల్. నిప్పో భాషా, కోటేశ్వరరావు, వెంకటరెడ్డి, మల్లి కార్జున్ రెడ్డి. . జయ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

టిడిపిలో పలువురు చేరిక

సుజాత, కల్లూరి శ్రీను చంద్రమౌళి సహ 70కి పైగా కుటుంబాల వారు వైసీపీకి గుడ్ బై చెప్పేశారు.ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. వారందరికీ అభ్యర్థులు ఇద్దరూ సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. నాన్ లోకల్ అయిన బుర్రా మధుసూదన్ కు ఈ ప్రాంతంపై ఏమాత్రం అవగాహన లేదని, అతని ప్రవర్తన కూడా సరిగా లేనందున స్థానికుడైన ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు కొత్తగా పార్టీలో చేరిన వారు తెలిపారు. వేమిరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు గెలుపుకు శక్తివంచన లేకుండా కషి చేస్తామన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు హాజరయ్యారు.



వేమిరెడ్డిని కలిసిన సర్పంచ్‘ కూరపాటి’

ప్రజాశక్తి - లింగసముద్రం

ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రమైన లింగ సముద్రానికి వచ్చిన నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మేదరమెట్లపాలెం గ్రామ సర్పంచ్ కూరపాటి మాధవి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమె వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి పూల కుండీ అందజేశారు.ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆమె కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజలు అండగా నిలుస్తున్నారు..

ప్రజాశక్తి-మనుబోలు

తమ పార్టీకి ప్రజలు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బద్దెవోలు పిడూరు పాలెం అక్కంపేట మడమనూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బద్దెవోలు గ్రామ సర్పంచ్ ఉగ్గుమూడి శశి కుమార్ రెడ్డి పిడూరు పాలెం వైసీపీ సీనియర్ నాయకులు ఏడెం మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో గజ మాలలు వేసి తీన్మార్ బాణాసంచా మోతల మధ్య పూల వర్షం కురిపిస్తూ ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఆయన మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా జగన్ పాలనకి వైసీపీకి జన నీరాజనం పలుకుతున్నారన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ సొసైటీ చైర్మన్ మారం రెడ్డి ప్రదీప్ రెడ్డి, కొండూరు రామచంద్ర రెడ్డి, జనార్దన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

రూ.4.79 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం, అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ఎస్‌పి కె. ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న బాలాజీ నగర్ పరిధిలో రూ.2లక్షలు-, రాపూరు పరిధిలో రూ.1,09,800/-,



సంగం పరిధిలో రూ.1,69,600/- నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా పేకాట స్థావరంపై దాడులు చేసి దుత్తలూరు పరిధిలో నలుగురుని అదుపులో కి తీసుకొని నగదు రు.3180/- నగదు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. మర్రిపాడు పరిధిలో-36, కలువాయి-45, కలిగిరి-10, ఎఫ్ జే వాష్ -1700 లీటర్లు, ఎస్ ఈ బి -133 మద్యం బాటిల్స్ లను సీజ్ చేశామన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మించినగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధవీకరణ పత్రాలను అధికారులకు చూపించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించిన యెడల సి-విజిల్ యాప్ ద్వారా (లేదా) టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయొచ్చు. అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు

టిడిపికి పలువురు మద్దతు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరులోని కోవూరు రోడ్డు 8వ లైన్లో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్ల ఆత్మీయ సమావేశం రిటైర్డ్ ఉద్యోగి రావులకొల్లు వెంకటేశ్వర్లు(ఆర్ వి) ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జరిగింది. వారి ఆహ్వానం మేరకు ఎన్డీఏ కూటమి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన వారంతా, నేతలతో ఆవేదనను పంచుకున్నారు.రాష్ట్రం విభజన తర్వాత చంద్రబాబు 44శాతం ఫిట్మెంట్ ఇస్తే, జగన్ వచ్చాక 26శాతం రివర్స్ పిఆర్సి ఇచ్చారన్నారు. ఇప్పటికే నాలుగు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, అరియర్స్ కూడా చెల్లించలేదని చెప్పారు.

అన్నపురెడ్డి వెంకటేశ్వర్లుకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 21వ డివిజన్ సిపిఎం నేత అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు 3వ వర్ధంతి సందర్భంగా నక్కలగుంటలోని వారి స్థూపం వద్ద సిపిఎం నాయకులు ఘన నివాళి ప్రకటించారు. శుక్రవారం అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు వర్ధంతిని పురస్కరించుకొని సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్ మాట్లాడుతూ. నిరంతరం స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలపై స్పందిస్తూ, సమస్యల పరిష్కార మార్గాలను చూపుతూ. ప్రజల మనన్నలు పొందిన వారు అన్నపరెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. వారికి ఎటువంటి సంబంధం లేనటువంటి ఒక కేసులో పార్టీ కోసం 5 సంవత్సరాలు జైలు జీవితాన్ని గడిపిన త్యాగశీలి అని కొనియాడారు. సిపిఎం కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ. ఉమ్మా రెడ్డి గుంటలోని విఘ్నేశ్వర ఆలయానికి వస్తున్న.. మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్న వారికి ఇది మంచి పద్ధతి కాదు మహిళలను వేధించకూడదు అని మందలించడంతో కక్షగట్టిన అరాచక మూఖలు గంజాయి ,వైట్నర్ ,మద్యం సేవించి ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు పై దాడి చేసి హతమార్చడం దారుణం అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేసి, వారి ఆశయాలనం కొనసాగించిన రోజే వారికి మనం ఇచ్చేఘనమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో 20, 21 డివిజన్ శాఖ కార్యదర్శిలు పోతురాజు శ్రీనివాసులు, నల్లగొండలో రమణయ్య, శ్రీనివాసులు, పార్టీ సభ్యులు, ఎం మణి, టి.రమణయ్య, గోపి, సుధాకర్, మోహన్, గురవయ్య, అయోధ్య, సాయి, రమణ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

అభివృద్ధి, సంక్షేమానికి సిద్ధం.

ప్రజాశక్తి-లింగసముద్రం+



కందుకూరు నియోజకవర్గ పరిధిలోని వనరులను సద్వినియోగం చేసుకుని, స్థానికంగానే పరిశ్రమలు, కంపెనీలు ఏర్పాటు చేసి తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడే ఉపాధి ఉద్యోగాలు సృష్టించడమే తమ మొదటి లక్ష్యమని ఎన్డీఏ కూటమి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఉమ్మడిగా ప్రకటించారు.అప్పుడే వెనుకబడిన కందుకూరు నియోజకవర్గంలో సంపూర్ణంగా అభివృద్ధి జరిగి, వలసలు ఆగిపోతాయన్నారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

నేటి పరిస్థితుల్లో దేశ సమగ్రత, సార్వభౌమత్వం, లౌకికత్వాన్ని కాపాడడం డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ లు పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ జాకీర్ హుస్సేన్ 55 వర్ధంతి సందర్భంగా నగరంలోని వెంకటేశ్వర పురం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షేక్ రషీద్ మాట్లాడుతూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ స్వతంత్ర కోసం గాంధీ, నెహ్రూ వంటి స్వతంత్ర సమరయోధులతో కలిసి బ్రిటిష్ వారిని ఎందుకు శక్తి వంచన లేకుండా కులమతాలకు అతీతంగా పోరాటం చేశారని స్వాతంత్రం తరువాత ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి మూడవ రాష్ట్రపతిగా పనిచేస్తూ ఆయన మరణించారని అటువంటి వ్యక్తి నీ యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో లౌకికత్వాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షబ్బీర్, మర్రిపాడు మండల ఉపాధ్యక్షులు సయ్యద్ రహమతుల్లా, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
శనివారం 4
మే 2024



ఆనం కైవల్యారెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి గెలుపు కోసం ఆనం కుమార్తె ఆనం కైవల్యా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు పేరారెడ్డిపల్లి, బిసి కాలనీల్లో ఆనం కుమార్తె కైవల్యా రెడ్డి స్థానిక మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సైకిల్ గుర్తు పై మీ అమూల్యమైన రెండు ఓట్లను వేసి గెలిపించగలరని ఆమె విన్నవించారు. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి తన తండ్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఓటు వేసి రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. సూపర్ సిక్స్ పథకాలపై, కూటమి మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆనం కుమార్తె కైవల్యా రెడ్డికి విన్నవిం చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆమెవెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, 22వ వార్డు కౌన్సిలర్ మాదాల శ్రీనువాసులు, 9వ వార్డు కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు పులిమి శైలజ, టిడిపి నాయకులు చిట్టమూరు సుబ్బారెడ్డి, చెరుకూరు ప్రసాద్ నాయుడు, మాదాల మస్తాన్‌నాయుడు, కోటకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గున్నారు.


ప్రచారంలో పాల్గొన్న ఆనం కైవల్యా రెడ్డి

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-కావలి రూరల్

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొత్తపల్లి, రాజువారి చింతలపాలెంలో శుక్రవారం ఆయన టిడిపి బిజెపి జనసేన నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లి టిడిపి ఇన్‌ఛార్జి పొన్నగంటి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి ఆహ్వానం పలకగా, యువత పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు వింటూ, రాబోయే టిడిపి కూటమి ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీనిస్తూ, ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ అరాచకాలు, దురాగతాలకు అడ్డు లేదన్నారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధి లేదన్నారు. గ్రావెల్ దోపిడీ చేసుకొని సొమ్ము చేసుకోవడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. అవినీతి సంపాదనతో కోట్లకు పండగలేత్తాడే కానీ పేదలను పట్టించుకోలేదన్నారు. కొత్తపల్లి చెరువులో మట్టిని అమ్ముకునే ప్రతాప్ రెడ్డి కావాలో, కొత్తపల్లి చెరువుకు నీటిని అందించగల తాను కావాలో ఆలోచించాలన్నారు. ఎంఎల్ఎ మాయమాటలు నమ్మితే మనల్ని నట్టేట ముంచుతాడని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యమని స్పష్టం చేశారు. అధికారంలోకి రాగానే చంద్రబాబు మొదటి సంతకం మెగా డిఎస్‌సిపై ఉంటుందని, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ఉంటుందని వెల్లడించారు. గ్రామాల్లోకి మాయమాటలు మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న ఎంఎల్ఎతో, వైసిపి నాయకులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి అందిచడం జరుగుతుందన్నారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు అందిస్తారని, ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థిక సాయం ఇస్తారని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18యేళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వద్దులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్‌లో పెంచిన పింఛన్లను అందజేస్తామన్నారు. ఎంఎల్ఏగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, పొన్నగంటి రవీంద్ర, మార్కండేయులు, జనసేన నాయకులు తిరుపతి స్వామి, బీజేపీ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కావ్యక్రిష్ణారెడ్డి

మేకపాటిని విమర్శించడం తగదు..

ప్రజాశక్తి-ఉదయగిరి

గత 40 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది మేకపాటి కుటుంబం అని, అలాంటి మేకపాటి కుటుంబాన్ని విమర్శించడం తగదని మాజీ ఎంపిపి మూలే పద్మజవినయ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని మర్రిపాడు మండలం కృష్ణాపురంలో నవోదయ పాఠశాల ఉదయగిరి పట్టణంలో ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయడంతో పాటు అనేక డిగ్రీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారని తెలిపారు. సుమారు రూ.200 కోట్ల విలువచేసే ఇంజనీరింగ్ కళాశాల భవనాలను మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలకు అప్పజెప్పడం వారి దానగుణానికి నిదర్శనమన్నారు. ఆ కుటుంబంలో ఒకరైన మేకపాటి రాజగోపాల్ రెడ్డిని పరుష పదజాలంతో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నుంచి 30 వేల మెజార్టీతో గెలవబోతున్నారని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు చాలా మాటలు వస్తాయని పురుష పదాలు ఉపయోగించేందుకు సంస్కారం అడ్డు రావడంతో అలాంటి మాటలు మాట్లాడకపోతున్న ఇప్పటికైనా ఒళ్లు దగ్గర పెట్టుకొని ఆ మాటలు మాట్లాడాలని హెచ్చరించారు. సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచులు మూలే సుబ్బారెడ్డి, అక్కుల్ రెడ్డి, ఉపసర్పంచ్ మూర్తుజ, సీనియర్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, యువనాయకు కల్లూరి రాజారెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న వైసిపి నాయకులు

రామిరెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-బిట్రగుంట

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని కులాల వారికి సమాన న్యాయం జరిగిందని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బోగోలు, అరవపాలెం గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019లో మేనిఫెస్టోలో మాట చెప్పిన ప్రకారం అన్ని కులాల వారి ఆర్థిక అభివద్ధి కోసం వారి వృత్తులకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వలంటీర్ వ్యవస్థ ద్వారా వారికి లబ్ధి చేకూరిందని తెలిపారు. బోగోలు మండలం అభివృద్ధి చెందాలంటే మూడోసారి శాసనసభ్యుడిగా పోటీ చేస్తున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డిని ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలని కోరామని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు, జెడ్‌పిటిసి కీర్తన, మండల అధ్యక్షురాలు మేకల సుజాత, సర్పంచ్ అనిత, సీనియర్ నాయకులు రమణయ్య, మేకల శ్రీను, గండూరి శ్రీను, కళ్యాణ్, ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, తోటపల్లి సాగర్, శేఖర్ యాదవ్, నవాజ్, పాపయ్య , పెండ్లి వెంకటేశ్వర్లు, డేవిడ్ పాల్, సాల్మన్ రాజ్, జోషి, చిన్ని, నాయబ్ రసూల్, షమ్మీవుల్లా, డబ్బీర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వైసిపి, టిడిపికి క్రాస్ ఓటింగ్ గుబులు..!

- ఒక్క - ఓటుకు ప్రాధేయపడుతోన్న అభ్యర్థులు - ఎవరిని ముందుతుందోననే భయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ వైసిపి, టిడిపి అభ్యర్థులను కలవరపెడుతోంది. పార్లమెంట్, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు సాగుతోన్న వేళ అభ్యర్థుల్లో అందోళన కనిపిస్తోంది. వైసిపి. టిడిపి ల అభ్యర్థుల విజయం కన్నా ఒక్క ఓటు తనకు వేయాలని ఓటర్లను కోరుతున్నారు. ప్రజలకు ఏది అసెంబ్లీ, పార్లమెంట్ విషయంలో కొందరికి అవగాహన తక్కువ ఉండే అవకాశాలున్నాయి. అడిగారు కాబట్టి ఒకటి ఆపార్టీ, ఇంకోటి ఆ పార్టీ అంటే పరిస్థితి ఏమిటనే కంగారు పడుతున్నారు. నెల్లూరు పార్లమెంట్ నుంచి టిడిపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి, వైసిపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా కె., రాజు పోటీచేస్తున్నారు. నిన్నటి వరకు ఇద్దరు బడా నేతలు తమదే గెలుపు అన్నట్లు వ్యవహరించారు. మాజీ కలెక్టర్‌గా కె. రాజు పోటీ చేస్తుండడంతో పేదలు, మైనార్టీలు, చదువుకున్న వ్యక్తుల్లో కొంద ఆలోచన మార్పు కనిపిస్తుంది. ఇది ఏ పార్టీని దెబ్బతీస్తుందోననే ఆందోళన చెందుతున్నారు. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో గట్టి పోటీ నెలకొంది. అందరూ బడా వ్యాపారువేత్తలే, గెలిచి తీరాలనే దోరణితో ఖర్చులు పెడుతున్నారు. కందుకూరులో వైసిపి నుంచి బుర్రా మదుసూధన్‌యాదవ్, టిడిపి నుంచి ఇంటూరి నాగేశ్వరరావు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి సాంప్రదాయ ఓటింగ్, వామపక్షాల ఓట్లు బలం కనిపిస్తుంది. కావలిలో కావ్య కృష్ణారెడ్డి (టిడిపి) రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి (వైసిపి) పసుపులేటి సుధాకర్ (ఇండిపెండెంట్) కోవూరులో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (వైసిపి) వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి (టిడిపి) నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (టిడిపి) ఆదాల ప్రభాకర్‌రెడ్డి (వైసిపి) ఆత్మకూరు ఆనం రామనారాయణరెడ్డి (టిడిపి) మేకపాటి విక్రమ్‌రెడ్డి (వైసిపి) సర్వేపల్లిలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి (టిడిపి) కాకాణి గోవర్ధన్‌రెడ్డి (వైసిపి) ఉదయగిరి కాకర్ల సురేష్ (టిడిపి) మేకపాటి రాజగోపాల్‌రెడ్డి (వైసిపి) పోటీలో ఉన్నారు. నెల్లూరు నగరంలో సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌తోపాటు, మిగిలిన నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు రంగలో ఉన్నారు. ఇక్కడ మాత్రం ఇండియా బ్లాక్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని ప్రచారం చేస్తున్నారు. ఎంపి అభ్యర్థి కె. రాజుకు ప్రజల్లో రోజు రోజుకు మద్దతు పెరుగుతన్నట్లు కనిపిస్తోంది. టిడిపి, వైసిపి అభ్యర్థులు అందరూ ఆర్థికంగా బలమైన వ్యక్తులు కోట్ల రూపాయలు ఖర్చులు పెడుతున్నారు. అటు ఎంపి, ఇటు ఎంఎల్ఎ ఓట్లు సాగుతుండడంతో ఇద్దరు అభ్యర్థులు ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. అనేక నియోజకవర్గాల్లో సామాజిక సమీకరణలున్నాయి. ఎంఎల్ఎ అభ్యర్థులు రెండు ఓట్లు అడగడం అటుంచి,తనకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నారు. బహిరంగ సభల్లో పార్టీలను గెలిపించాలని చెబుతున్నా, వ్యక్తిగతంగా కలిసి మాట్లాడుతోన్న సమయంలో ఒక్క ఓటు వేయాలని చెబుతున్నారని తెలుస్తోంది. ఎంఎల్ఎ ఓటు నాకు వేసినా , ఎంపి ఓటు మీ ఇష్టం అన్నట్లు ప్రచారం చేస్తున్నట్లు సమాచారం. అటు ఎంపి అభ్యర్థులు, ఇటు ఎంఎల్ఎ అభ్యర్థులు భారీ మొత్తంలో నగదు పెడుతున్నారు. ఓటును నోటు ఇవ్వడానికి సిద్ధపడుతున్నారని తెలుస్తోంది. ఇద్దరి వద్ద నగదు తీసుకున్నా చరోక ఓట్లు వేస్తే ఎవరికి నష్టం,ఎవరికి లాభం అనే విషయంలో గందరగోళం నెలకుంది. ఈ క్రమంలో ఎంపి అభ్యర్థులు, ఎంఎల్ఎ అభ్యర్థుల్లో ఆందోళన కనిపిస్తోంది. పట్టణ , గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండడంతో ఎవరి అభ్యర్థి అనే విషయం కూడా స్పష్టంగా ఉండే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అటో ఒకటి, ఇటు ఒకటి వస్తే క్రాస్ ఓటింగ్ ఎవరి కొంప ముందచుతుందోననే భయం మాత్రం అభ్యర్థుల్లో ఉంది.,


విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

జిల్లాలో భానుడి భగ..భగలు..

- అవస్థల్లో వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు
- 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత....

ప్రజాశక్తి- నెల్లూరు డెస్క్/మర్రిపాడు

జిల్లాలోని పలు మండలాల్లో ఎండలు భగ్గుమంటున్నాయి. ఉదయం 10గంటలు దాటితే ఇంట్లో నుంచి బయటికి వచ్చే పరిస్థితిలేదు. వృద్ధులు, చిన్నారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. దానికి తోడు కరెంటు కోతలు ఉంటున్నాయి. గ్రామాల్లో, పట్టణాల్లో ఎండవేడిమికి తట్టుకోలేక చెట్లకిందకు వెళుతున్నారు.

మర్రిపాడు మండలంలో మెట్ట ప్రాంతంలో భానుడి భగభగలు ప్రారంభం అయ్యాయి. మే ఆరంభంలోనే పగటి ఉష్ణోగ్రత 43 నుంచి 47 వరకు డిగ్రీలు నమోదు కావడం గమనార్హం.ఈ ఏడాది వేసవి చాలా తీవ్రంగా ఉండనుందని (ఇండియా మెట్రోలాజికల్ డిపార్ట్మెంట్)ఐఎండి హెచ్చరించింది. ఎండలు పెరుగుదలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళిక సంఘం ఆరెంజ్ అలర్ట్ ను జారీ చేసింది. మరోవైపు వడగాలులతో అప్రమత్తంగా ఉండాలని ఆం.ప్ర విపత్తు నిర్వహణ శాఖ వెల్లడించింది. ఉదయం నుంచే ఎండ తీవ్రత కనిపిస్తోంది. మధ్యాహ్నానికి ఎండ తీవ్రత తారాస్థాయికి చేరుతోంది. కాక పుట్టించే సూర్యకిరణాలు ప్రభావం చూపుతున్నాయి.మార్చి, ఏప్రిల్ లలోనే ఉష్ణోగ్రతలు 43దాటేశాయి. ఇప్పటికే భూతాపం పెరగడం, భూమధ్య రేఖ వెంబడి ఫసిఫిక్ మహా సముద్రంలో వేడెక్కిన సముద్ర ఉపరితలాన్ని ఎల్ నినో సంకేతాలుగా భావిస్తున్నారు ఎల్ నినో ముప్పు పొంచి ఉండటంతో ఈ ఏడాది వేసవి తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ బృందం తెలిపింది. మర్రిపాడు మండలంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పులతో ప్రజలు అల్లాడుతున్నారు.10గం దాటితే రోడ్లు నిర్మానుస్యంగా దర్శనమిస్తున్నాయి రెండు రోజులుగా పెరిగిన ఉష్ణోగ్రతలకు మహిళలు, వృద్ధులు, కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు వీచడంతో ఉదయం 10 గంటల లోపే పనులు పూర్తి చేసుకుని ఇళ్లకు చేరుకుంటున్నారు. దీంతో ప్రధాన రహదారితో పాటు గ్రామ వీధులన్నీ నిర్మానుషంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు వీలైనంతవరకు ఇళ్లలోనే ఉండాలని గర్భిణులు, బాలింతలు, వృద్ధులు తగిన జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని, డీహైడ్రేట్ కాకుండా ఉండడానికి లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరినీరు తాగాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మండల గ్రామాల్లో ఉండే ఆరేళ్ల లోపు పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

ఎఎస్‌పేట మండలంలోని చెందులూరుపాడు, జమ్మవరం, ఎడవల్లి, పాత్నాపురం, హసనాపురం గ్రామాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది.దీంతో చెట్లకింద సేద తీరుతున్నారు. చెరువుల్లో నీరు అడుగంటిపోయాయి. వడగాల్పులు ఎక్కువగా ఉన్నాయి.

అనంతసాగరం: మండలంలోని రేవూరు, సోమశిల, గ్రామాల్లో ఎండ వేడిమి తట్టుకోలేక చెట్లకింద సేదతీరుతున్నారు.

కోవూరు: మండలంలోని గంగవరం, పాటూరు, పోతిరెడ్డిపాళెం, చెర్లోపాళెం, ఇనమడుగు గ్రామాల్లో ఎండలు ఎక్కువగా ఉన్నాయి.దీనికి తోడు వడగాల్పులు వీస్తున్నాయి.పిల్లలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు.

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని అన్నారెడ్డిపాళెం, పంచేడు, జొన్నవాడ గ్రామాల్లో ఎండ ప్రభావం ఎక్కువగా ఉంది. ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితి కనపడడంలేదు.

ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వింజమూరు, కలిగిరి, కొండాపురం మండలాల్లో ఎండ తీవ్రత ఎక్కువగానే ఉంది. ఈ ప్రాంతాల్లో పశుగ్రాసం కూడా కొరతగా ఉంది. ఉదయం 10గంటల నుంచి ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితి కనపడడంలేదు. ఏదేమైనా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాల్సి ఉంది.


ఎండలో గొడుగు పట్టుకుని వెలుతున్న దృశ్యం

వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

ప్రజాక్షేత్రంలో ప్రజలకు తమవెంట రాకపోవడంతో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి నిరాశ, నిస్పృహలకు గురై విమర్శించేందుకు ఏమీ లేకపోవడంతో వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని, అలాంటి విమర్శలు చేయకుండా ప్రజలకు గతంలో చేసిన సంక్షేమాన్ని, రానున్న రోజుల్లో చేయబోయే సంక్షేమాన్ని వివరిస్తే బాగుంటుందని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం ఆత్మకూరు మండలం రావుల కొల్లు, చెర్లోయడవల్లి, నారంపేట, నాగులపాడు, జంగాలపల్లి, అశ్వినిపురం, నువ్వూరుపాడు, దేపూరు, బండారుపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆ గ్రామాలలో మహిళలు యువత, అధిక సంఖ్యలో పాల్గొని విక్రమ్ రెడ్డి పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలి కారు అనంతరం గ్రామాలలో గత సంవత్సరాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, ప్రస్తుత మెనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరు నియోజక వర్గానికి అత్యవశ్యకమైన హైలెవల్ కెనాల్, నడికుడి శ్రీ కాళహస్తి రైల్వేలైను అభివృద్ధి పనుల గురించి చర్చిస్తూ ప్రజలకు వివరిస్తున్నామని, అయితే ప్రతిపక్ష టిడిపి అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి ఇలాంటి వాటిపై మాట్లాకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు. జిల్లా పాలనాధికారిపై కూడా ఏకవచన సంబోధనతో విమర్శలు చేశారని, అదేవిధంగా తనను, మా పార్టీ నాయకులను వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, ప్రజలు వెంట రాకపోవడంతోనే విమర్శలకు దిగుతున్నారని అన్నారు. హైలెవల్ కెనాల్ పనులు ప్రారంభమైనప్పటి నుంచి 9 సంవత్సరాలు ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రజాప్రతినిధిగా వ్యవహరించిన ఆయన హయాంలో పనులు ముందుకు సాగలేదని అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక రెండవ విడత పనులు మొదలు పెట్టడం జరిగిందని, మొదటి విడత పనులు ఎక్కడ ఆగిపోయిందో కూడా విచారించి పనులు చేయిస్తున్నారన్నారు. భూసేకరణ పనులన్నింటినీ పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారానికి వస్తున్న ఆనం రామనారాయణరెడ్డి హైలెవల్ కెనాల్ పనులు తామే ప్రారంభించామని, తామే పూర్తి చేస్తామని చెబుతున్నారని, గతంలో ఎందుకు చేయలేక పోయారో చెప్పాలన్నారు. ఇటివల ఎన్నికల ప్రచారంలో నూతనంగా నిర్మించిన రోడ్డును చూసి తమ హయాంలో నిర్మించిన రోడ్డు అంటూ మాట్లాడుతున్నారని, గత సంవత్సర కాలం ప్రతిపక్ష పార్టీ ఇన్ చార్జిగా ఉన్న మీరు ఏ గ్రామాన్ని సందర్శించకపోవడంతో ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి ఏమిటో తెలుసుకోలేక పోయారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో శాశ్వత అబివృద్ధి వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిందని, సచివాలయాలు, రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాల ద్వారా గ్రామ స్థాయిలోనే పాలన అంధిస్తున్నామని, వలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి సేవలు అందుతున్నాయన్నారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గానికి సాగునీటిని రానివ్వకుండా అడ్డుకున్నారని, నాలుగు సంవత్సరాల పాటు వర్షాలు కురిసిన ఆత్మకూరు నియోజకవర్గంలో లోకేష్ పర్యటనతో వర్షాలు నిలిచిపోయాయని, మళ్లీ మా నియోజకవర్గానికి ఆయనను తీసుకురావద్దని వేడుకుంటున్నామన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం రాష్ట్ర విభజన చేపట్టాలని ప్రభుత్వం చూస్తే అప్పుడు మంత్రిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి ఏం మాట్లాడకుండా ఢిల్లీ పెద్దలతో మాట్లాడి ఆర్థిక మంత్రి అయ్యారని, అలాంటి వ్యక్తి స్వలాభం కోసం మాత్రమే చూసుకుంటారని ఆ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఒక్కసారైనా రాష్ట్ర విభజన చేయవద్దు అని ఒక్కరోజు కూడా మాట్లాడలేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో గడప దాటకుండానే పించను అందచేయడం జరిగిందని, నారా లోకేష్ ఇప్పుడే మా ప్రజాప్రతినిధే పించను ఇస్తారంటూ జన్మభూమికమిటిలను ప్రకటిస్తున్నారని, ప్రజలు ఇది గమనించాలని అన్నారు. మళ్లీ పొరపాటున కూడా మీరు తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటు వేస్తే జన్మభూమి కమిటీల పెత్తనం వస్తుందన్నారు. జగనన్న ప్రభుత్వం చెప్పింది చేస్తున్నాం, చేసేది చెబుతున్నాం కాబట్టి ధైర్యంగా ప్రతి ఒక్కరినీ అడుగుతున్నామని, ఆత్మకూరు నియోజకవర్గంలో 80వేల ఎకరాల్లో భూ సమస్యలను పరిష్కరించామని, ప్రతిఒక్క రైతు కుటుంబంలో ఆనందం నెలకొల్పడం జరిగిందన్నారు. గతంలో టిడిపి వైసిపి సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంక అవుదంటూ ఎన్నో మాటలు చెప్పి ఎన్నికల సమయంలో అదే సంక్షేమ పథకాలను అందిస్తూ మెనిఫెస్టోను సిద్ధం చేసి అందించారని, అంటే జగనన్న సంక్షేమాన్ని పరోక్షంగా వారు కూడా ఒప్పుకున్నట్లే కదా అని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో వేమన్న ప్యాకేజీతో అనేక మంది నాయకులను ప్రలోభాలకు గురిచేశారని, అయితే ప్రతిపక్షాలు ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, జగనన్న మేనిఫెస్టోపై ప్రతి ఒక్కరికీ నమ్మకం ఉందని, మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, డాక్టర్ ప్రణీత్, డాక్టర్ కుమార్, గడ్డం శ్రీనివాసులు రెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి



కాకర్ల ప్రవీణ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వరికుంటపాడు

టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అందిస్తామని ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సతీమణి ప్రవీణ అన్నారు. మండలంలోని విరువూరు గ్రామంలో శుక్రవారం చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ అభ్యర్థి కాకరలో సురేష్ సతీమణి ప్రవీణ పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని ఈ ఐదేళ్ల పాలనలో గ్రామాలలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, ప్రతిఒక్కరూ ఆలోచించి జరగబోయే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు వేసి తన భర్త సురేష్‌ను, అలాగే ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామీణ ప్రజలను ఆమె కోరారు. గ్రామాలలో అభివృద్ధి బాటలో నడవాలంటే కేవలం చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నా రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, ఉమామహేశ్వరరావు, పాలకొల్లు భాస్కర్ రెడ్డి, వైసిపి వైస్ ఎంపిపి మధు, గంగవరపు పుల్లయ్య, బాలు గురవరెడ్డి, నాదెల రాజా, రామ్మోహన్ రెడ్డి, ఏను వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మేకపాటి కీర్తిరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-సంగం

పెన్నానది సమీపంలోని ఎస్‌సి కాలనీలో దివంగత నేత మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి మేకపాటి కీర్తిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డిలను గెలిపించాలని కోరారు. ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డినీ మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి పద్మావతమ్మ, జెడ్‌పిటిసి రావుల లక్ష్మి, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, రావుల ప్రసాద్ గౌడ్, శివాలయం చైర్మన్ రవీంద్ర బాబు, జయశంకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దుగ్గి అనీల్, వైసిపి యువజన విభాగం అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, పోలిశెట్టి ఆంజనేయులు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.



వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

మండలంలోని కరటంపాడు గ్రామం నుంచి టిడిపి నాయకులు 15మంది జెసిఎస్ కోఆర్డినేటర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నాగులపాడు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కరటంపాడు యువత టిడిపి నుండి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఎంఎల్ఎ పార్టీలో చేరిన వారికి వైసిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ చేరిన వారిలో సమీద్ బాషా, సయ్యాద్ షారు, అఖిల్, పఠాన్ షారు, జామురుల్లా, అక్బర్ అలీ మీరా మొహిద్దీన్, ఇమ్రాన్, పాపి, తదితరులు టిడిపి వీడి వైసిపిలో చేరారు.

విజయసాయిరెడ్డిని కలిసిన నేతలు

ప్రజాశక్తి-సీతారామపురం

నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి వేనంపాక విజయసాయిరెడ్డిని నెల్లూరులో ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సీతారామపురం మాజీ ఎంపిపి కల్లూరి జనార్దన్ రెడ్డి, బాలాయపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా దుత్తలూరులోని వైసిపి కార్యాలయంలో అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకొని అనంతరం సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, ఉదయగిరి మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజుల ద్వారా నెల్లూరులో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని కలిశారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చేలా పనిచేయాలని జనార్దన్ రెడ్డికి విజయసాయిరెడ్డి సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట రెడ్డి నాయకులు ఆదినారాయణ, నవీన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



టిడిపి ప్రభుత్వం తోనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని నల్లపురెడ్డి పుజిత రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రావూరు గ్రామంలో రావూరు సర్పంచ్ ఉడత వెంకటశేషయ్య ఆధ్వర్యంలో ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సతీమణి నల్లపరెడ్డి గీతారెడ్డి, కోడలు నల్లపరెడ్డి పూజితరెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిటికి వెళ్లి ఎంఎల్ఎగా ప్రసన్నకుమార్ రెడ్డినీ, ఎంపిగా విజయసాయిరెడ్డినీ గెలిపించాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూజిత రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు పరాజయం పాలవుతున్నాయన్నారు. అనంతరం ఉడత వెంకటశేషయ్య మాట్లాడుతూ రావూరు గ్రామం వైసిపికి కంచుకోటగా ఆయన పేర్కొన్నారు. అత్యధిక మెజారిటీతో ప్రసన్నకుమార్ రెడ్డి గెలవడం తథ్యమన్నారు. కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ చైర్మన్ మావులూరు శ్రీనివాసుల రెడ్డి, ముంగర శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

బ్యాంకుల్లో ఫించన్లు వేయడం అన్యాయం

ప్రజాశక్తి-బిట్రగుంట



మాట్లాడుతున్న ఎస్ మల్లి

యానాది వికలాంగుల ఫించన్లు బ్యాంకులకు వేయడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శుక్రవారం బోగోలు మండలంలోని రామస్వామిపాలెం ఎస్ టి కాలనీలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రతినెలా 1వ తేదీ ఇచ్చే వద్దాప్య పింఛన్, వికలాంగుల ఫించన్, విడో ఫించన్లు అన్నీ కూడా యానాదులకు సంబంధించి బోగోలు మండలంలోని రామస్వామిపాలెం, ఫించన్లు అన్ని కూడా బ్యాంకులకు వేయడం వల్ల యానాదులు బ్యాంకులలో అకౌంట్లు మెయింటింగ్ చేయలేదని, పాన్‌కార్డు, ఆధార్‌కార్డు తీసుకొని రావాలని అనేక ఆంక్షలు పెట్టడం వలన వికలాంగులు, వృద్ధులు, యానాది కులానికి చెందిన వారు ఫించన్లు తీసుకోలేక అల్లాడిపోతున్నారని తెలిపారు. వికలాంగులు అయిన రావూరి చిన్నోడు, చౌటూరి చెంచయ్య, చేవూరి వెంకయ్య, పాముల శ్రీనయ్య, రాచగిరి వెంకమ్మ, కొమరగిరి మొలకమ్మ, చౌటూరి పోలయ్య, రాచగిరి, చెంచయ్య ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొండ బిట్రగుంట, పాత బిట్రగుంటలోని యానాది కాలనీల్లో పేదలకు సంబంధించిన ఎస్‌టి పింఛన్లను బ్యాంకులకు దాఖలు చేయడం వల్ల అనేక ఇబ్బందులు వచ్చి కూర్చున్నాయన్నారు. బ్యాంక్‌లో వేసిన అమౌంట్ తీసుకోవాలంటే చాలా కష్టమైన పని అని తెలిపారు. అకౌంట్ మెయింటినెన్స్‌లో రూ.1500 కటింగ్ అయ్యే అవకాశమే ఉందన్నారు. బ్యాంక్ ఉద్యోగులు సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. ఆధార్‌కార్డు ద్వారా బ్యాంక్‌లో అమౌంట్ రాదని వెనక్కి పంపిస్తున్నారని తెలిపారు. ఆ బ్యాంక్‌లకు సంబంధించిన పాసు బుక్‌లు ఉంటే తీసుకొని రమ్మంటున్నారని మెయింటినెన్స్ లేదని డబ్బులు కట్ చేస్తున్నారని తెలిపారు. తీవ్రమైన ఎండలు, అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు చిత్రహింసలు గురయ్యే అవకాశం ఉందన్నారు. సచివాలయంలోని 12మంది ఉద్యోగస్తుల ద్వారా పంపిణీ చేయాలన్నారు. మరోసారి బ్యాంక్‌లకు వేస్తే తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని తెలిపారు. వికలాంగులు ఎండ తీవ్రతకు బెబ్బెబ్బ కొట్టి ఏ ఒక్క ప్రాణం పోయిన తహశీల్దార్ కార్యాలయం ఎదుటే పూడ్చిపెడుతామని, అధికారులే బాధ్యత వహించాలని తెలిపారు. కావున ఫించన్ ఇంటికి తీసుకొని వచ్చి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో రామస్వామి పాలెం ఎస్‌టి కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఖదర్‌వల్లీ

ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-సంగం

మండలంలోని సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం అడిషనల్ డిఎండిహెచ్ఒ, టి బి లెప్రసీ ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్ కె ఖాదరవల్లి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా టి బి లెప్రసీ ఎయిడ్స్ రికార్డును పరిశీలించారు. టి బి, అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. త్వరలో బిసిజి వ్యాక్సిన్ వస్తుందని ఆ వ్యాక్సిన్‌ను 60 సంవత్సరాలు పైబడిన వారికి వేయించాలని తగు సూచనలు ఇచ్చారు. సిద్ధీపురం, దువ్వూరు విలేజ్ హెల్త్ క్లినిక్‌ను తనిఖీ చేసి టిబి రికార్డును పరిశీలించారు. దువ్వూరులోని క్షయ వ్యాధిగ్రస్తుని ఇంటికి సందర్శించి మందులు వాడుతున్న విధానాన్ని గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తపరిచారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-సీతారామపురం : మాజీ సొసైటీ అధ్యక్షుడు, మాజీ మండల ఉపాధ్యక్షుడైన రామిశెట్టి తిరుపతయ్య ఎట్టకేలకు తిరిగి వైసిపిలో చేరారు. మండలంలో కాపు సామాజిక వర్గంలో బలమైన నాయకుడుగా గుర్తింపు పొందిన రామిశెట్టి తిరుపతయ్య కొన్ని అనివార్య కారణాల రీత్యా గత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటూ కేవలం తన వ్యాపారానికే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజుల ఆధ్వర్యంలో నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి సమక్షంలో రామిశెట్టి తిరుపతయ్య తన అనుచర గణంతో కలిసి వైసిపిలో చేరారు. అలాగే తిరుపతయ్యకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా రామిశెట్టి మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో ఎంపి, ఎంఎల్ఎ అభ్యర్థుల విజయానికి మండల నాయకత్వంతో కలిసి పనిచేస్తామన్నారు. అనంతరం విజయసాయిరెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్యవైశ్యులతో ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఆత్మీయ సమావేశానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రారంభించి పలు ఆసక్తికర అంశాలను చర్చించారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే గూడూరు వెంకటేశ్వరరావుకు సముచిత స్థానం కల్పిస్తానని కాకర్ల హామీనిచ్చారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్యులతో చిన్నప్పటి నుండి మంచి సంబంధాలు కలిగి వారితో స్నేహంగా మెలిగిన తనకు ఆర్య వైశ్యులు అంటే ప్రత్యేక గౌరవం ఉందని ఎన్నికల తర్వాత నిర్దిష్ట ప్రణాళికతో ఉదయగిరి అభివృద్ధికి నాంది పలకనున్నట్లు ఆయన తెలిపారు. పాతశకం ముగిసిందని కొత్తశకం రాబోతుందని ఉదయగిరి రూపురేఖలు మారుస్తానన్నారు. ఉదయగిరి కేంద్రంగా నర్సింగ్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. మేధావులు పరిపాలన సాగిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అటువంటి మేధాశక్తి ఉన్న నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలని మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు వేసి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ అన్న ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కాకర్ల సురేష్ కోరారు.



కార్యక్రమంలో పాల్గొన్న కాకర్ల సురేష్

పలుచోట్ల టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ ఎంఎల్ఎలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డిల సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో ఇందిరానగర్‌లో వైసిపి ఖాళీ అయ్యింది. శుక్రవారం స్థానిక ఇందిరానగర్‌కు చెందిన సుమారు 30 కుటుంబాలు వారు వైసిపిని వీడి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ ఎంఎల్ఎల మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామి రెడ్డిల సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కాకర్ల సురేష్ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డి పొన్నుబోయిన చెంచల బాబు యాదవ్ మన్నేటి వెంకటరెడ్డిలు తెలుగుదేశం కండు వాలు కప్పి సాగారంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, గానుగ పెంట ఓబుల్ రెడ్డి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, గూడూరు వెంకటేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వర్లు, రాజా, నరసింహులు, జల్సా, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : సీతారామపురం మాజీ ఎంపిపి కల్లూరి జనార్దన్ రెడ్డి, బాలాయపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటరెడ్డిలు తన అనుచరగణంతో శుక్రవారం దత్తలూరులోని వైసిపి కార్యాలయంలో సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, ఉదయగిరి మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజుల ఆధ్వర్యంలో ఉదయగిరి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో వైసిపికి మరో షాక్ తగిలింది. కావలి పట్టణం రెండవ వార్డుకు చెందిన నరా భాస్కర్ యాదవ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరారు. శుక్రవారం కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఆయనకు ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. భాస్కర్ యాదవ్ చేరికతో రెండో వార్డ్‌లో వైసిపికి భారీ గండి పడనుంది. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కావలిని అభివృద్ధి చేయాలన్న క్రిష్ణారెడ్డి తపన, ఆయన ఆలోచనా విధానం నచ్చి, కావలి అభివృద్ధి కావ్యతోనే సాధ్యమని టిడిపిలో చేరామన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన మనోహర్, క్రాంతి, ఎస్వేల్, దావీదు, రవి, తిరుమలేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కప్ప రాళ్ల తిప్ప వాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 23వ వార్డుకు చెందిన లెక్కల బ్రదర్స్ వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. దాంతో 23వ వార్డులో టిడిపి బలం పెరగనుండగా, వైసిపి బలహీన పడనుంది. కావలి టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలా శ్రీనివాసులు, ఇస్కా విక్రమ్‌రెడ్డి, డాకా శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆనం సంజీవ రెడ్డి సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు పూర్తి పూర్తి కావాలన్నా మెట్టప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ఆత్మకూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని ఎంఎల్ఎగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మండల ప్రజలపై ఉందన్నారు. శుక్రవారం పడమటి నాయుడు పల్లి గ్రామంలో టిడిపి నాయకులు పడచల శ్రీనివాసులు, బిజెపి అధ్యక్షులు మస్తాన్, జనసేన జిల్లా కన్వీనర్ పవన్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్ణయం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ప్రతి మహిళకు ఉచిత బస్సురవాణా సౌకర్యం, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే వారందరికీ రూ.15వేల చొప్పున ఆర్థిక సాయం, 18 సంవత్సరాల పైబడిన ప్రతి మహిళకు రూ.1500 అందజేయనున్నారు. ఈ పథకాల్లో ఎక్కువ శాతం మహిళలకు సముచిత స్థానం కల్పించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం

సేవా దృక్పథం కలిగిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కాకర్ల సురేష్‌లను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండల టిడిపి నాయకులు సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి దేవి శెట్టిపల్లి పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. టిడిపి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో వస్తున్న నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఉదయగిరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌ఛార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ముత్తంశెట్టి చెన్నకేశవులు, జిల్లా ఎస్‌సిసెల్ నాయకులు జాషువా, అయ్యవారి పల్లె టిడిపి నాయకులు పిన్నిబోయిన రమణయ్య, దేవిశెట్టిపల్లి టిడిపి నాయకులు నల్లి రామయ్య, సుబ్బరాయుడు, మల్లికార్జున, శ్రీను, ఇర్ల రక్షణ కూటమి నాయకులు రమణయ్య, నరసింహులు, పాలిశెట్టి శ్రీనివాసులు, సురేష్, సాయి పలువురు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని శంకర నగరంలో శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కమ్మ ప్రభాకర్‌నాయుడు, తెలుగు యువత ఆధ్వర్యంలో బాబును మళ్లీ రప్పిద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు హైదరాబాదులోని హైటెక్ సిటీ ఏర్పాటు చేసి వేలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చదువుకున్న వారికి ఉపాధి అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని ఆయన అన్నారు. ఉపాధి అవకాశాలు పొందాలంటే 2024లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేద్దామన్నారు. అనంతరం తెలుగు యువత నాయకులు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు తెచ్చిన పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి, తదితర విషయాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఈనెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అతిధిగా మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు గట్టుపల్లి ప్రణీత్ నాయుడు, మహేష్ నాయుడు, గడ్డం వెంకటేశ్వర్లు, తిరుపతి, నరేష్ చౌదరి, ప్రదీప్, శివ, హరీష్, కార్తీక్, లోకేష్, మనోజ్, శాఖమూరి వెంకటేశ్వర్లు, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మేయర్ స్రవంతి

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ తరపున నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డితో పాటు ఎంపి అభ్యర్థి విజయ్ సాయి రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నగర మేయర్ పోట్లూరి స్రవంతి కోరారు. రూరల్ నియోజకవర్గం పరిధిలోని 30వ డివిజన్ రామచంద్రరెడ్డి నగర్ లో డోర్ టు డోర్ తిరిగి ప్రచారం చేయడం జరిగింది. స్థానిక కార్పొరేటర్ కూకటి ప్రసాద్ , 29వ డివిజన్ అధ్యక్షులు కొండా సాయి రెడ్డి 29,30వ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి క్రాస్ రోడ్డు రైల్వే గేట్ సమీపంలో గుర్తు తెలియని సుమారు 45 సంవత్సరాల వ్యక్తి ని వందే భారత్ రైల్ ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు, వందే భారత్ ఎక్స్ ప్రెస్ ఢీకొన్న ప్రాంతంలో కొంత సేపు ఆగి వెళ్లింది.

పోలింగ్ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-మనుబోలు

సమస్యాత్మక గ్రామాలయిన మడమనూరు వీరంపల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను నెల్లూరు రూరల్ డిఎస్‌పి వీరాంజనేయ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సమస్యాత్మక గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవా లన్నారు. గ్రామస్తులతో మాట్లాడి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఏదైనా ఇబ్బందులు కలిగితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎస్ఐ అజయ్ కుమార్‌కి తగిన సూచనలు సలహాలు అందజేశారు.



మాట్లాడుతున్న జెసి

పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-కోవూరు

2024 సాధారణ ఎన్నికల విధులను ఎటువంటి పొరపాట్లు లేకుండా సమర్థవం తంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి సేథు మాధవన్ పేర్కొన్నారు. శుక్రవారం కోవూరు తహాశీల్దారు కార్యాలయం ఆవరణలోని పాఠశాలలో పోలింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ అధికారులు, సిబ్బంది శిక్షణను సద్వినియోగం చేసుకుని ఎటువంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఏవైనా సందేహాలుంటే ముందుగానే నివత్తి చేసుకోవాలన్నారు. మే13న జరగనన్ను పోలింగ్‌కు ప్రతిఒక్కరూ పూర్తిస్థాయిలో సమాయత్వం కావాలని పిలుపునిచ్చారు. జేసీ వెంట జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

మీ పిల్లల భవిష్యత్తు కోసం, ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని సాధించాలంటే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నారాయణలను గెలిపించి ఆశీర్వదించాలని, తెలుగుదేశం పార్టీ నెల్లూరు నగర అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు శరణి కోరారు.తొమ్మిదవ డివిజన్ బంగాళా తోట పరిసర ప్రాంతాల్లో ఆమె శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసింది తన తండ్రి నారాయణనేనన్నారు.పిల్లల బంగారు భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించేందుకు మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలను ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. కరోనా సమయంలో మరణించిన వారికి వైసిపి ప్రభుత్వం కనీసం బీమా అందించలేదని, ప్రజల బాగో గులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం నెల్లూరులో ఎక్కడ చూసినా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, కాలువల నుంచి దుర్వాసన వెదజల్లుతోందన్నారు. గతంలో తన తండ్రి నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో హై ఎన్డ్ టెక్నాలజీ తో



ప్రచారం చేస్తున్న పొంగూరు శరణి

రోడ్లను, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సిస్టం ఏర్పాటుచేసి దోమల రహిత నగరంగా చేసేందుకు ఏర్పాట్లు చేశారనీ, 90 శాతం పనులు పూర్తి చేస్తే వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేశారు. నెల్లూరు నగరాన్ని మరింత అభివద్ధి చేసుకునేం దుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రధానంగా ఎవరి ఇంటికి వెళ్లిన వృద్ధులు, మహిళలు తమకు పింఛన్ రావడంలేదని తమ పిల్లలకు ఉద్యోగాలు రాక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్తున్నామన్నారు.టిడిపి అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేస్తానని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారని రాష్ట్రంలోని 20 లక్షల మందికి రానున్న ఐదేళ్లలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని అప్పటివరకు నిరుద్యోగ భతి కింద యువకులకు 3000 ఆర్థిక చేయూతని అందిస్తారన్నారు. నిబంధనలతో పని లేకుండా అలాగే అర్హులైన వద్ధులు మహిళలకు వికలాంగులకు పింఛన్లు అందించే బాధ్యత టిడిపి ప్రభుత్వం తీసు కుంటుందని స్పష్టం చేశారు.టిడిపి అభ్యర్థులు ఎమ్మెల్యేగా నారాయణకు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని ప్రజలనుకోరారు.

కాకాణి పూజిత ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కుమార్తె పూజిత విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని నరుకూరు గ్రామ పంచాయతీలో వైసీపీ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించింది. వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో పూజిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె తన



ప్రచారం చేస్తున్న కాకాణి పూజిత


తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కరోనా మహమ్మారి విధ్వంసం సృష్టించిన సమయంలో కూడా తన తండ్రి సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. అటువంటి విపత్కర పరిస్థితుల్లో కూడా తన తండ్రి గోవర్ధన్ రెడ్డి అభివృద్ధిని పరుగులు పెట్టించారని పేర్కొన్నారు. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమం కళ్ల ముందు కనిపిస్తోందని తెలిపారు. పూలమాలలు, మంగళ హారతులు, డప్పు వాయిద్యాలతో ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, మాజీ సర్పంచ్ ఆకుల మధు, వైసీపీ నాయకులు వేగూరు శ్రీనివాసులు, వెరిచర్ల శ్రీనివాసులు, ఊడా కిషోర్ పాల్గొన్నారు.

ప్రోలింగ్ బూత్‌లకు

నిరంతరం విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి నెల్లూరు

ఉమ్మడి జిల్లాలోని పోలింగ్ బూత్‌లలో నిరంతర విద్యుత్ ను అందించే విధంగా అందరు సిద్ధంగా ఉండాలని, సరఫరా విషయంలో ఎటువంటి చిన్న సమస్య కూడా రాకూడదని జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ వి.విజయన్ విద్యుత్ సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం విద్యుత్ భవన్‌లో ఆయన జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, అసిస్టెంట్ ఇంజినీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు ఉన్న 33 కె.వి. 11 కె.వి.ఫీడర్స్ ను పెట్రోలింగ్ చేసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్స్ ఎర్థింగ్ , ఫ్యూజ్ లు చెక్ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్క అధికారి సిబ్బంది హెడ్ క్వార్టర్స్ లోనే ఉండాలని ఆదేశించారు.ఉమ్మడి జిల్లాలలో కొన్ని ఏరియా లలో స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు చేస్తున్నారని సంబంధిత అధికారులు ఎలక్షన్ నోడల్ ఆఫీసర్స్ తో సమన్వయం చేసుకుని స్ట్రాంగ్ రూమ్స్‌కు నిరంతర



మాట్లాడుతున్న ఎస్ఇ

విద్యుత్ అందించాలన్నారు.ప్రతి సెక్షన్ ఆఫీసర్ వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ ను సరఫరా చేయుటకు యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకుని ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రం వద్ద స్టాఫ్ ఉండే విధంగా యాక్షన్ ప్లాన్ చేసుకోవాలన్నారు.బిల్లింగ్ పక్రియ సకాలంలో పూర్తిచేసే విధంగా సంబంధిత సెక్షన్ ఆఫీసర్స్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ మానిటరింగ్ చేస్తూ ఉండలని తెలిపారు. బిల్లింగ్ మొత్తం ఐఆర్ డిఎ (స్కానింగ్) బిల్లింగ్ జరగాలని ఒక్క సర్వీసు కూడ మ్యానువల్ బిల్లింగ్ జరగకూడదని తెలిపారు. జిఐఎస్ సర్వే ఇంకొద్దిగా మిగిలి ఉందని వెంటనే పూర్తిచేయాలని తెలిపారు.వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నది కావున వినియోగ దారులు రెవెన్యూ కార్యాలయలకు వచ్చి విద్యుత్ బిల్లులు చెల్లించుట కష్టంగా ఉంటుంది కాబట్టి డిజిటల్ చెల్లింపులు చేయవచ్చని ఫోన్ పే ,గూగుల్ పే, ఎస్పీడీసీఎల్ యాప్ తదితర యాప్ ల ద్వార ఇంటి వద్ద నుండే చెల్లించవచ్చని ఇది చాలా సులభతర మన్నారు.రెవిన్యూ వసూళ్ల ను పెంచాలని, బిల్లులు కట్టని సర్వీసులకు సరఫరా నిలిపివేయాలని తెలిపారు. కాలిపోయిన నియంత్రికలను నిర్దేశిత వ్యవధిలో మరమ్మత్తులు చేసి సిద్ధంగా ఉంచుకోవాలని అధికా రులను ఆదేశించారు. కాలిపోయిన నియంత్రి కలను జాప్యం లేకుండా తక్షణమే మరమ్మత్తులు చేసి అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

ఎన్నికల అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు:తొలుత కోవూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పోలింగ్‌కు ఈవీఎంలను సిద్ధం చేసే ప్రక్రియను జేసీ సేదు మాధవన్ పరిశీలించారు.ఎన్నికల్లో పొరపాట్లు జరగకుండా సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. శుక్రవారం స్థానిక డికెడబ్ల్యూ. గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగ్ అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, వి.వి ప్యాడ్స్ నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం నెల్లూరు రూరల్ మండలం కనపర్తిపాడు లోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల కమిషనింగ్‌ను పరిశీలించారు.అక్కడ ఉన్న స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ హాల్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం నెల్లూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరుచున్న కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్, వి.వి.ప్యాడ్స్ కమిషనింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వెంకటేశ్వర పురం వద్ద ఉన్న ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్‌ను ఆయన తనిఖీ చేశారు.కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న దృశ్యం

ఆర్యవైశ్యుల ప్రచారం

ప్రజాశక్తి-లింగసముద్రం: ఇంటూరిని, వేమిరెడ్డిని గెలిపించాలని కందుకూరు పట్టణ టిడిపి ఆర్యవైశ్యులు లింగసముద్రంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం కందుకూరు పట్టణ టిడిపి కోశాధికారి కొత్తూరు సుధాకర్ రావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి,కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని లింగసముద్రంలోని ప్రతి ఆర్యవైశ్యుని ఇంటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరామ న్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉమామహేశ్వరరావు,కోట కిషోర్, కోటా నరసింహం, తాత లక్ష్మీనారాయణ, నూకల సుబ్బారావు, మురారి శెట్టి సుధీర్, చీదెళ్ల వేణుగోపాలరావు, మురారి శెట్టి వెంకట ేశ్వర్లు,మోదడుగు కుమార్,మురారిశెట్టి బాలాజీ, తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

'కోసూరి' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వైసీపీ, టీడీపీ ప్రభుత్వాల్లో కేవలం కార్పొరేట్ దిగ్గజాలు మాత్రమే అభివృద్ధి చెందాయని సర్వేపల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి కోసూరు నారాయణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నారాయణ గౌడ్ తోటపల్లిగూడూరు, ముత్తుకూరు మండలాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల పాలనలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. ఈ రెండు పార్టీల పరిపాలనలో కార్పొరేట్ దిగ్గజాలు మాత్రమే మరింతగా అభివృద్ధి చెందాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనను గెలిపిస్తే ప్రజామోద పరిపాలన అందిస్తానని పేర్కొన్నారు.



ప్రజాశక్తి సబ్‌ఎడిటర్ మాధవయ్యకు మాతృవియోగం

ప్రజాశక్తి-నెల్లూరు


లక్ష్మమ్మ (ఫైల్)

ప్రజాశక్తి సబ్ ఎడిటర్ మాధవయ్య తల్లి లక్ష్మమ్మ (75)శుక్రవారం అనారోగ్య కారణంతో మృతి చెందింది. కనిగిరి మండలం, లింగారెడ్డిపల్లి (కొత్తపల్లి గ్రామం) ప్రకాశం జిల్లా. మృతురాలికి ఐదుగురు కుమారులు ఉన్నారు. మాధవయ్య ఆఖరి సంతానం. అచ్చెయ్య 2007లోనే మృతిచెందాడు. ఈమె అంత్యక్రియలు కొత్తపల్లి గ్రామంలో శనివారం ఉదయం 10.30గంటలకు జరుగుతాయి. ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్ గారు, సిబ్బంది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాధవయ్య 15ఏళ్ల నుంచి ప్రజాశక్తిలో పనిచేస్తున్నారు.

సురేఖకు డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణానికి చెందిన బి.సురేఖాకుమారికి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కామర్స్ విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ సురేఖా కుమారి "ఫైనాన్సిల్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ పబ్లిక్ సెక్టార్ అండ్ ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్స్" అనే అంశంపై ప్రొఫెసర్ రామకృష్ణయ్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారు. అందుకుగానూ శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం సురేఖా కుమారికి డాక్టరేట్ ను ప్రదానం చేశారు. కావలి ఎల్.ఐ.సి. ఉద్యోగి జి.రవి కుమార్ సతీమణి సురేఖా కుమారి కావలి విట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో సీనియర్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు. ఆమెకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆమెను విట్స్ కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకడమిక్ ఛైర్‌పర్సన్ దొడ్ల ప్రత్యూషారెడ్డి, ప్రిన్సిపాల్ దత్తాత్రేయ శర్మ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఘనంగా అభినందించారు.


విద్యార్థినికి స్వీట్ తినిపిస్తున్న సిబ్బంది

విద్యార్థినికి రాష్ట్రస్థాయి ర్యాంకు

ప్రజాశక్తి-అనంతసాగరం

ఏప్రిల్ 22న ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అనుమసముద్రం పేట ఆదర్శ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని గంధం వేణు వర్షిత 589 మార్కులు సాధించి రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాల స్థాయిలో మూడో ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటి జిల్లాకు గుర్తింపు తెచ్చారు. శుక్రవారం జిల్లా విద్యాధికారి పి వి జె రామారావు, వర్షితకు స్వీట్స్ తినిపించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆశీర్వదించారు. అలాగే ఎ డి ఆర్ గ్లోరీ కుమారి వర్షితకు తన ఆశీస్సులను తెలిపారు. గంధం వేణు వర్షిత తండ్రి అదే పాఠశాలలో జువాలజీ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలన్నదే తన లక్ష్యమని, 2022లో తన కుమారుడు గంధం గిరి వరుణ్ కూడా ఆదర్శ పాఠశాలలో చదివి 587 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం సాధించారని ఆయన వివరించారు.

ఎన్నికల ప్రచారం విజయవంతం

ప్రజాశక్తి - లింగసముద్రం

మండల కేంద్రమైన లింగసముద్రంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వేముల గోపాలరావు చెప్పారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి,కందుకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు బాలాజీ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు ఇతర టిడిపి నాయకులు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జనసేన మండల అధ్యక్షులు అంగులూరి నరసింహారావు, విశ్వనాధ పురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, జనసేన నాయకులు కొనిదెన శ్రీను,టిడిపి నాయకులు గాలంకి ప్రసాద్,నారి బోయిన నారాయణ, తోపూరి రమేష్, బొజ్జ శ్రీను, ఎలిపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలు కూడా కట్టించలేరా..

ప్రజాశక్తి-కోవూరు


ఎన్నికల ప్రచారంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోట్లాది రూపాయల ప్రజాధనం దోచుకున్న ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఊరికో శ్మశాన వాటిక కట్టి ఉన్నా పాప ప్రాయశ్చితం చేసుకునే అవకాశం ఉండేదని కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని బుచ్చిరెడ్డి పాళెం పట్టణం వాసులు జయ జయధ్వానాలతో స్వాగతం పలికారు. ప్రచారరథం పై పూల వర్షం కురిపించి తమ అభిమానం చాటుకున్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని 3,4,5, వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలు పట్టించుకోని ప్రసన్నను ఆరు సార్లు ఎలా గెలించారని ఆమె ప్రశ్నించారు. బుచ్చి పట్టణంలోని అంబేద్కర్ నగర్ హరిజనవాడలో అంగన్‌వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ యిచ్చారు. జలజీవన్ పథకం ద్వారా అంబెద్కర్ నగర్ ప్రాంతంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తామన్నారు. బుచ్చి పట్టణంలోని గూడపల్లి కాలువ పూడిక తీయించి రివీట్మెంట్ వాల్ అలాగే పీర్ల కాలువపై కల్వర్టు నిర్మిస్తామన్నారు. పల్లెపాలెం ప్రాంతంలో వున్న ప్రాథమిక పాఠశాలను హైస్కూల్ స్థాయికి అప్ గ్రేడ్ చేస్తామన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలతో ఇఫ్కో కిసాన్ సెజ్ మరియు షుగర్ ఫ్యాక్టరీలను పారిశ్రామిక వాడలుగా మార్చి కోవూరు నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. స్తంభించి పోయిన రాష్టాభివద్ధిని గాడిలో పెట్టే శక్తి సామర్థ్యాలు చంద్రబాబు నాయుడు కే వున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం యివ్వాలని ఓటర్లకు మనవి చేశారు. బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచే తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే పేదల జీవితాల్లో వెలుగులు నింపే సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. పేదల జీవితాల్లో వెలుగునింపేందుకు మన నాయకులు చంద్రబాబు నాయుడు బాబు షఉరిటీ భవిషత్తు గ్యారెంటీ అనే సంక్షేమ పథకాల ప్యాకెజ్ రూపొందించారన్నారు. అక్క చెల్లెమ్మలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యంతో పాటు ఏడాదికి మూడు సిలెండరుర్లు ఉచితంగా అందచేస్తారన్నారు. సంక్షేమంతో పాటు అభివద్ధి కార్యక్రమాలు కొనసాగించే సమర్థత చంద్రబాబు నాయుడు కే ఉందన్నారు. మీరందరు సైకిల్ గుర్తు పై కోవూరు ఎమ్మెల్యేగా తనను ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో గురువారం వైసిపి నుంచి టీడీపీలోకి భారీగా చేరారు. వలేటివారిపాలెం పంచాయతీలో 35 కుటుంబాలు, చిన్న అమ్మపాలెం, బంగారక్కపాలెం గ్రామాలకు చెందిన 24 కుటు బాలు వైసిపి వీడి టీడీపీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారందరికీ నాగేశ్వరావు పార్టీ కండువాలు వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల టీడీపీ ఆధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కాకుమాను ఆంజనేయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కె రాజు

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర ప్రగతి

ప్రజాశక్తి-కోవూరు

దేశములో చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం అవుతోందని నెల్లూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు అన్నారు. కోవూరు లోనిసాలు చింతలు వద్ద ఉన్నపి నాకిని కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ప్రెస్ మీట్లో మాటాడారు. ప్రత్యేక ప్యాకేజి రావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ అధికారం లేనందన రాష్ట్ర నష్టంపోయిందని అన్నారు. కేంద్రం లో రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని అన్నారు ఏపీ లో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే పోలవరం ప్రాజెక్ట్, కోస్టల్ కారి డార్ ఏర్పాటు అవుతోందని అన్నారు. ప్రత్యేక ప్యాకేజి వల్ల 90శాతం రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం లో నిధులు వస్తాయన్నారు. బీజేపీ, టీడీపీ, వైసిపి లు రాష్ట్ర విభజన అంశము గురించి పట్టించుకోవడం లేదని, ఏపీ కాంగ్రెస్ పిసిసి ఛీఫ్ షర్మిల నాయకత్వం లో ఏపీ కి మంచి రోజులు రానున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి నారపరెడ్డి కిరణ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజ శేఖర్ రెడ్డి వారసురాలు షర్మిల పార్టీ బలోపేతంకు ఎన లేని కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పై ప్రజలకు ప్రజా ధరణ ఉందన్నారు.కాంగ్రెస్ వేవ్ ఉందన్నారు.సంక్షేమ రాజ్యం రానుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి లు గెలుపు కోసం ఎంపి అభ్యర్థి గా రాజునూ, ఎమ్మెల్యే అభ్యర్థి గా తనకు హస్థము గుర్తుకు ఓట్లు వేసి గెలిపిస్తారానే నమ్మకం ఉందన్నారు. వైసిపి టీడీపీ లు మోస పూరీతమైన పార్టీలన్నారు ఈ కార్యక్రమంలో చేవూరు దేవ్ కుమార్ రెడ్డి, నట్రంబకం మోహన్, సిపిఎం నాయకులు గోని దయాకర్, తుళ్లూరు గోపాలయ్య, మల్లికార్జున, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రోడ్ షో

ప్రజాశక్తి-లింగసముద్రం

ఎన్నికల ప్రచారంలో భాగంగా లింగసముద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం భారీ రోడ్ షో జరగగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు కూడా హాజరయ్యారు.పంచాయతీ పరిధిలోని వాకమళ్లవారి పాలెం నుంచి లింగసముద్రం బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన రోడ్డు షో కు తెలుగుదేశం, జనసేన, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. నేతలపై పూలవర్షం కురిపిస్తూ, హారతులు, గజమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సముద్రతీరం, రైల్వేలైను, నేషనల్ హైవే ఉన్నాయని శాశ్వత నీటివసతి కూడా ఏర్పాటు చేసుకుని ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే అందరికీ చేతినిండా పని దొరుకుతుందన్నారు.రాబోయే కూటమి ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటు దిశగా ముందడుగు వేస్తామని హామీ ఇచ్చారు. లింగసముద్రం మండలంలో ప్రజాస్పందన బాగుందని సంతోషం వ్యక్తంచేస్తూ ఇక్కడ గెలుపు పై ఎలాంటి అనుమానం లేదని, మెజారిటీ పైనే దృష్టి పెట్టి నేతలంతా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో వైజాగ్ లో భూములను దోచుకున్న విజయసాయిరెడ్డి గ్యాంగ్,ఈ ప్రాంతాన్ని కూడా పిండి చేసేందుకు వచ్చిందన్నారు.ఇక ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని, కనిగిరిలో ఆయన వెలగబెట్టిన ఘనకార్యాల గురించి ఇప్పటికే కందుకూరు ప్రజలకు అర్థమైందన్నారు.సోమశిల నుంచి మనకు రావాల్సిన ఒకటిన్నర టిఎంసీల నీటిలో అర టిఎంసీ కూడా తెచ్చుకోలేకపోయామని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా మనకు రావాల్సిన నీటిని ఖచ్చితంగా తీసుకొచ్చి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఘట్టమనేని హరిబాబు, షేక్ నాయబ్ రసూల్, గూడూరు కల్పన, గాలంకి ప్రసాద్, అంగులూరి నరసింహారావు, దేవళ్ళ భాస్కర్,కొట్టే నారాయణ, బొలినేని నాగేశ్వరరావు, గొర్రెపాటి సాంబయ్య, రాజారపు మాలకొండయ్య, మట్లే ఏడుకొండలు,కార్యకర్తలు హాజరయ్యారు.

ప్రతి మాటా నెరవేరుస్తారు..

తప్రజాశక్తి-నెల్లూరు సిటీ

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిఎంగా చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో చెప్పినవన్నీ చేస్తారని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర పొంగూరు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 7వ డివిజన్ నాగేంద్ర నగర్ ,శెట్టిగుంట రోడ్డు తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఆమె డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రితో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటికెళ్లి 2014 నుంచి 2019 వరకు మంత్రిగా నెల్లూరుకు నారాయణ చేసిన అభివృద్ధిని చెప్పడంతో పాటు చంద్రబాబు విడుదల చేసిన టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకి వివరించారు. మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి... నారాయణను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడడం తక్షణ అవసరమని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసిపి పాలనలో ఈ ఐదేళ్లలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని . తనను ఈ డివిజన్ లో ఎక్కువ మంది మహిళలు కలసి వారి సమస్యలు తెలిపారనీ పేర్కొన్నారు .రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడిలో పెట్టి అనేక పరిశ్రమల్ని మన రాష్ట్రానికి తీసుకువచ్చి...యువతీ యువకులకు అండగా ఉండాలన్నదే చంద్రబాబు, లోకేష్, నారాయణల ప్రధాన లక్ష్యమన్నారు. గత ఐదేళ్లుగా ఉద్యోగుస్తులందరికి జీతాలు సక్రమంగా ఇవ్వకపోగా... బెనిఫిట్స్ ను పెండింగ్ పెట్టి ప్రభుత్వం వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగస్తులందరూ బాగుండాలన్న ఉద్దేశంతోనే టీడీపీ మేనిఫెస్టోలో...ప్రతీ నెలా 1వతేదే జీతాలు అందచేస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. గ్రీన్స్ ట్యాక్స్ అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని చంద్రబాబు చెప్పారన్నారు. నిరుపేదలందరూ ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతోనే చంద్రబాబునాయుడు టీడీపీ మేనిఫెస్టోను రూపొందించారన్నారు. ప్రజలందరూ మే 13న సైకిల్ గుర్తుపై ఓటేసి... నాన్నని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని సింధూర కోరారు.

మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-సంగం

మండలంలోని పడమటిపాళెం, పల్లిపాళెం గ్రామాలలో నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి రావుల లక్ష్మి, వైసిపి నాయకులు ప్రసాద్ గౌడ్, జనార్ధన్ రెడ్డి లు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యుడిగా తనను, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలు కోరిన అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. ఎంపి విజయసాయి రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్‌లో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం ఆత్మకూరు అని, దానిని అభివృద్ధి చేసేందుకు మేకపాటి కుటుంబంతో కలసి భాగస్వామిగా మారి అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. గ్రామంలో 150 ఎకరాల సిజెఎఫ్‌ఎస్ భూముల సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. జరగనున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి, ఎంపిగా తనకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి, ప్రతి పంచాయతీకి మేనిఫెస్టోను సిద్ధం చేసి అందించామని, రాబోయే ఐదు సంవత్సరాలలో వాటిని ఏ విధంగా ప్రణాళికలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికారం అవసరమని, మే 13న జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపిస్తే మీరు కోరుకున్న సంక్షేమ పాలన మళ్లీ కొనసాగుతుందని ఆ విధంగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, మధన్ మోహన్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, దేవసహాయం, జనార్థన్ రెడ్డి, చందన్ కుమార్, ఫణీంద్ర రెడ్డి పాల్గొన్నారు.